క్లుప్తంగా

డీకె అరుణకు అభినందనల వెల్లువ


డీకె అరుణకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఆచారి

ఆమనగల్లు: మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకె అరుణను జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఎంపీ నివాసంలో డీకె అరుణను ఆచారి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నట్ట పరమేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి

తుర్కయంజాల్: వర్షాకాలంలో దోమల ఉధృతి ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇళ్లలో నీరు చేరకుండా చూసుకోవాలని, కనీసం వారానికి ఒకసారి నిల్వ ఉన్న నీటిని పారబోయాలని సూచించారు. దోమల నివారణకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా స్వచ్ఛ ఆటో సిబ్బందికి అందించాలని కోరారు.

దట్టీలకు పూజలు



తలకొండపల్లి: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ముస్లిం సోదరులు పీర్ల పండుగను ఘనంగా జరుపుకోనున్నారు. ఈ నెల 17న పీర్ల పండుగ సందర్భంగా చావడిలో పీర్లు కూర్చుండబెట్టి ముందస్తు పూజలు చేపట్టారు. మండల కేంద్రంలో శనివారం రాత్రి పీర్లు కూర్చోబెట్టారు. ఆదివారం సాయంత్రం పత్యాలిస్తూ, నమాజ్ చదివి ప్రత్యేక ప్రార్థనలతో పీర్లను పూజించారు. గ్రామ ప్రధాన కూడళ్ల మీదుగా ఊరేగించి యువకులు హాలావ్ ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

స్విమ్మర్ క్వీని విక్టోరియాకు ఘన సత్కారం


స్విమ్మర్ క్వీని విక్టోరియాను సత్కరిస్తున్న జ్ఞానవాహిని పౌండేషన్ సభ్యులు

ఆమనగల్లు: ఇంగ్లీష్ చానల్‌ను ఈదిన భారతీయ స్విమ్మర్, ఆమనగల్లు పట్టణానికి చెందిన క్వీని విక్టోరియాను ఆదివారం సత్కరించారు. పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాలులో జరిగిన కార్యక్రమంలో ఆమెను జ్ఞానవాహిని ఫౌండేషన్ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మాజీ జెడ్పీటీసీ సభ్యులు కండె హరిప్రసాద్, జ్ఞానవాహిని ఫౌండేషన్ అధ్యక్షుడు రవీంద్రానంద్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోశాధికారి సత్యం, ఫౌండర్ రంగారావ్, సభ్యులు డాక్టర్ బికుమాండ్ల శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీను, బికుమాండ్ల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు: సీఐ నాగరాజు గౌడ్

మాడ్గుల: మాడ్గుల మండల కేంద్రంలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలో వాహనాల తనిఖీలు నిర్వహహించి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై కేసు నమోదు చేశారు. అనంతరం సీఐ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ రవాణా శాఖా నిబంధనలు ఉల్లఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. వాహనదారులు తప్పనిసారిగా సవివరణతో కూడిన పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు.

ఆర్థిక సాయం

యాచారం: ఆరోగ్యం బాగాలేని స్నేహితుడికి చిన్ననాటి తోటి స్నేహితులు అండగా నిలిచి ఆర్థిక సాయం చేశారు. మేమున్నామని భరోసా కల్పించారు. వివరాలు ఇలా ఉన్నాయి..మండల పరిధిలోని చింతపట్ల గ్రామానికి చెందిన మస్కు సుధాకర్‌కు ఆరోగ్యం బాగాలేదు. సమాచారం తెలుసుకున్న చింతపట్ల ఉన్నత పాఠశాలకు చెందిన 2004–05 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం సుధాకర్ ఇంటికెళ్లి రూ.40 వేలు సాయం చేశారు. సాబేర్, పెండ్యాల హరి, యాదయ్య ఉన్నారు.

అధ్వానంగా చంద్రధన-రాంపూర్ రోడ్డు!

- 20 ఏళ్ల క్రితం వేసిన బీటీ
- నేటికీ చేపట్టని మరమ్మతులు
- ఇబ్బందుల్లో ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు

తలకొండపల్లి: మండల పరిధిలోని చంద్రధన–రాంపూర్ రోడ్డు అధ్వానంగా తయారైంది. గుంతలు ఏర్పడి రోడ్డు ఎగుడు దిగుడుగా మారింది. ఈ రోడ్డు నుంచి ప్రయాణించాలంటే ఎప్పుడు ఏమి జరుగుతుందోనని వాహనదారులు భయాందోళనలు చెందుతున్నారు. 20 ఏళ్ల కిత్రం బీటీ వేశారు. నేటికీ ఎలాంటి మరమ్మత్తు పనులు నిర్వహించలేదు. దీంతో ఆ రోడ్డు కంకర తేలి, గుంతలతో మట్టి రోడ్డుగా మారింది. వర్షకాలంలో వర్షాల వల్ల నీరు గుంతల్లో చేరి బురదమయంగా తయారవుతోంది. రాకపోకలకు అంతరాయం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎదురెదురు వాహనాలు వచ్చినప్పుడు పోయే దారి లేక వాహనాలు అదుపు దప్పి తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని వాహన చోధకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అనేక వాహనాలు అదుపు తప్పాయి.


చంద్రధనలోని రోడ్డు

ప్రమాదాలు జరిగి ప్రయాణికులు ఆస్పత్రిలో చేరిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ రోడ్డు నుంచి కల్వకుర్తి వరకూ సుమారు 24 కిలోమీటర్ల మేర వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహన దారులు ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని ప్రయాణం


మరమ్మతులకు నోచుకోని రహదారి

చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఈ విషయంలో సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకొని రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

మరమ్మతులు నిర్వహించాలి



ఈ రోడ్డు మరీ అధ్వాన్నంగా తయారై రాకపోకలకు ఇబ్బందిగా మారింది. 20 ఏళ్ల కిత్రం బీటీ వేశారు. నేటికీ ఎలాంటి పనులు చేయలేదు. ఈ విషయంలో అధికారులు స్పందించి తక్షణమే మరమ్మతులు చేయించాలి.

– సుధాకర్, మాజీ ఉప సర్పంచ్, చంద్రధన

భయం భయంగా ప్రయాణం



ఈ రోడ్డు చాలా ప్రమాదకరంగా మారింది. ప్రయాణం చేయాలంటే భయం..భయంగా వెళ్లాల్సిందే. గుంతలమయమైన రోడ్డుతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అవసరమైన నిధులు మంజూరు చేయించి బీటీ వేయాలి.

– నర్సింహ, రైతు, చంద్రధన

రాకపోకలకు అంతరాయం



వర్షా కాలంలో కురిసిన వర్షానికి గుంతల్లో నీరు చేరి రోడ్డంతా బురదమయంగా మారి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఎప్పుడు ఏ గుంట వస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు గురవుతున్నాయి.

– అశోక్, రైతు, చంద్రధన

పొంచి ఉన్న ప్రమాదం

- రోడ్డు పక్కనే విక్రయాలు
- ఇబ్బందుల్లో వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో ప్రక్కన, జై శ్రీసాయిరాం నగర్ కాలనీలోకి వెళ్లే రహదారి ప్రక్కనే ప్లాస్టిక్ సామగ్రిని వ్యాపారులు విక్రయిస్తుండటంతో ప్రమాదాలు పొంచి ఉన్న విషయాన్ని అధికారులు గుర్తించడంలేదు. నాగార్జున సాగర్–హైదరాబాద్‌కు ఇది ప్రధాన రహదారి కావడం, విద్యాసంస్థలు ఈ దారిలోనే ఎక్కువగా ఉండటంతో వివిధ వాహనాలతో ఈ రోడ్డు రద్దీగా ఉంటుంది. బీటీ రోడ్డును అంటిపెట్టుకొని ప్లాస్టిక్ సామగ్రిని పేర్చి విక్రయాలు జరుపుతున్నారు. ఎవరైనా కొనుగోలు చేయాలంటే తమ వాహనాలను రోడ్డుపైనే ఆపాల్సిన దుస్థితి. అంతేగాక జైశ్రీసాయిరాం కాలనీ నుంచి వచ్చే వాహనచోదకులు, పాదచారులు ఈ షాపు వద్దనే రోడ్డుపైకి మరలవలసివుంటుంది. కొద్దిగా అజాగ్రత్తగా ఉన్నా, వేగంగా వచ్చే వాహనాలు ఢీ కొనే ప్రమాదం ఉంది. అంతే


ఆర్టీసీ డిపోవద్ద బీటీ రోడ్డును అంటిపెట్టుకొని ఉన్న ప్లాస్టిక్ దుకాణం

గాక అక్కడే డిపో ఉండటంతో ఆర్టీసీ బస్సులను కూడా అదే ప్రదేశంలో నిలుపుతుంటారు. ఏదైనా ప్రమాదం ముంచుకోస్తుందంటే రోడ్డు ప్రక్కకు జరుగుదామన్న స్థలం లేదు. ఈ రహదారిలో తరచూ ప్రమాదాలు సంభవిస్తూనే ఉంటాయి. కొత్తగా రోడ్డు ప్రక్కనే వీధి వ్యాపారులు దుకాణాలను ఏర్పాటు చేసుకోవడంతో మరిన్ని ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం లేకపోలేదు. కాబట్టి అధికారులు ప్రమాదాలు జరుగకముందే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్‌నాయక్


మైసిగండి మైసమ్మను దర్శించుకున్న దశరథ్‌నాయక్, ఆనంద్

కడ్తాల్: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుంటేనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, మాజీ జెడ్పీటీసీ, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ దేవతను మాజీ వైస్‌ఎంపీపీ ఆనంద్‌తో కలిసి ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు వారిని పూలమాల వేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ ఆనంద్, పాండు, మహేశ్‌గౌడ్, లక్ష్మణ్, గణేశ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


పూర్వ విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఆమనగల్లు: పట్టణంలోని భవానీ గార్డెన్స్‌లో ఆదివారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 1989–90 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 35 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న వారంతా సమ్మేళనంలో సందడి చేశారు. అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరినొకరు పలకరించుకున్నారు. ఉపాధ్యాయులు సత్యనారాయణ, ఖాజామైనోద్దీన్‌లను సత్కరించారు. పూర్వ వి ద్యార్థులు మౌని క, రేవతి, రాణి, గీత, జ్యోతి, సద్గుణ, రామేశ్వరమ్మ, మంజుల, శోభ, అరుణ, హరిప్రసాద్, శ్రీని వాస్‌రెడ్డి, శ్రీదర్, రమేశ్, నర్సింహా, శశికిరణ్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నామినేషన్


శ్రీనివాస్ రెడ్డి

ఆమనగల్లు: రాష్ట్ర యువజన కాంగ్రెస్ పదవికి ఆమనగల్లు మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడుగా కొనసాగుతున్న శివసేన రెడ్డి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా నియమితులై బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర నూతన అధ్యక్ష పదవికి పీసీసీ చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్లు ఆన్‌లైన్ ద్వారా స్వీకరిస్తుంది. ఆదివారం రాష్ట్ర అధ్యక్ష పదవికి కల్వకుర్తి నియోజక వర్గం నుంచి తాను బరిలో నిలుస్తున్నట్లు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

వైభవంగా మహంకాళి బోనాలు


గడ్లమల్లయ్యగూడలో బోనాల ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు

యాచారం: మండల పరిధిలోని గడ్లమల్లయ్యగూడ గ్రామంలో ఆదివారం సాయంత్రం మహంకాళి బోనాలు వైభవంగా జరిగాయి. గ్రామానికి చెందిన గొల్ల, కుర్మలు బోనాలు తీశారు. బోనాల ఊరేగింపుల్లో శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం మహిళలు బోనం ఎత్తుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం మండలంలోని ఎల్మినేడు గ్రామంలో ఆదివారం మహంకాళి అమ్మవారి బోనాలు ఘనంగ జరిగాయి. ఊరదేవతకు శివసత్తుల పూనకాలతో, పోతురాజుల ఆటలతో విన్యాసాలు, డప్పులు దరువులతో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్తు ఉపాధ్యక్షుడు మంచిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పెద్దలు కొట్టంల శ్రీనివాస్, నిట్టు బాలయ్య, ఇక్కె చంద్రయ్య, బీసీ సంఘం నాయకులు బిక్షపతి, శ్రీనివాస్, నగేష్, శంకర్, మనోజ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

మహేశ్వరం: కార్పొరేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని ఎంఈఓ కృష్ణ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఇమాంగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, దాతలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యతతో కూడిన విద్యతో పాటు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో బోధన ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాంలు ఇవ్వడంతో పాటు మధ్యాహ్న భోజనం అందించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు స్పోర్ట్స్‌డ్రెస్, వైట్ సాక్స్‌లను దాతలు అందజేశారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం లక్ష్మికుమారి, గ్రామ పెద్దలు, దాతలు శివయ్య గౌడ్, బంటు రమేష్, శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యాయులు గోవర్ధన్, శ్రీరాములు, జానకీరామ్, రాములు, వీరమల్లేశ్ పలువురు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించండి

మంచాల: మత్స్యకారుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని మండల గౌరవ అధ్యక్షుడు చింతకింది చక్రపాణి డిమాండ్ చేశారు. ఆదివారం మంచాల మండల పరిధిలోని నోముల గ్రామంలో మత్స్యకారుల కార్మిక సంఘం సభ్యత్వ నమోదుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయాలన్నారు. మత్స్యకారుల సొసైటీల బ్యాంకు ఖాతాలో నగదు జమా చేయాలన్నారు. కబ్జాలకు గురవుతున్న చెరువులు, కుంటలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం మండల అధ్యక్షుడు చింత కింది జంగయ్య, చింత కింది వీరేశ్, గణేష్, జంగయ్య, శ్రీను, రాజు, రవి, శివశంకర్, భాను తదితరులు పాల్గొన్నారు.

జోరందుకున్న సాగు పనులు

తలకొండపల్లి: మండలంలో సాగు పనులు జోరందుకున్నాయి. వ్యవసాయ పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో రైతులు వర్షధార పంటల వైపూ మొగ్గు చూపుతున్నారు. కొన్నేళ్లుగా పత్తి సాగుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇతర పంటలతో పోల్చితే పత్తికి పెట్టుబడి వ్యయం తక్కువ. ఎకరాకు 12 నుంచి 15 క్వింటాళ్ల దిగుబడి వస్తోందని రైతులు అంటున్నారు. అదే విధంగా మొక్కజొన్న ఎకరాకు 25 నుంచి 30 క్వింటాళ్ల వరకు దిగుబడి రానుంది. కందులు, పెసర, నువ్వులు, మినుములు, పంటలు పండిస్తే ఎకరాకు దిగుబడి 2 క్వింటాళ్లకు మించి రాకపోవడంతో రైతులు ఎక్కువగా మొక్కజొన్న, పత్తి పంటల వైపూ మొగ్గు చూపుతున్నారు. సుమారుగా మండలంలో 65 నుంచి 70 శాతం వరకు విత్తనాలు నాటడం పూర్తయ్యినట్లు రైతులు చెప్పుతున్నారు. మండలంలో వ్యవసాయ సాగు విస్తీర్ణం సుమారుగా 30 వేల ఎకరాలుండగా, ఇప్పటి వరకు వివిధ రకాల పంటలను 15 వేల నుంచి 20 వేల


ట్రాక్టర్‌తో పొలం దున్నుతున్న రైతు

ఎకరాల వరకు రైతులు సాగు చేశారు. గత వానకాలంలో మొక్కజొన్న 13 వేల ఎకరాల్లో, పత్తి 7వేల ఎకరాల్లో, వరి 8 వేల ఎకరాల్లో సాగు చేశారు. అదే విధంగా అక్టోబర్‌లో వేరుశనగ పంటను సాగు చేయనున్నారని, ఆ పంట కోసం 20 శాతం వరకు సాగు భూమిని వదిలినట్లు వ్యవసాయాధికారులు తెలిపారు.

సేవాలాల్ మార్గం అనుసరణీయం

ఆమనగల్లు: సంత్ సేవాలాల్ మార్గం అందరికీ అనుసరణీయమని రాష్ట్ర గిరిజన సేవా సంఘం నాయకుడు, కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకుడు మేడిగడ్డ రవీందర్‌నాయక్ పేర్కొన్నారు. మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ప్రతిఒక్కరూ సమాజ సేవలో పాల్గొనాలని ఆయన కోరారు. ఆమనగల్లు పట్టణ సమీపంలోని సంత్ సేవాలాల్ మహరాజ్ గుట్ట వద్ద ఆదివారం గిరిజన నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. గిరిజనుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఆయన వివరించారు. అనంతరం నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి జన్మదిన సందర్భంగా సేవాలాల్ గుట్ట వద్ద మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కృ


సంత్ సేవాలాల్ మహరాజ్ విగ్రహం వద్ద పూజలు చేస్తున్న రవీందర్‌నాయక్ తదితరులు

ష్ణనాయక్, దశరథ్‌నాయక్, రాములునాయక్, శ్రీనునాయక్, శంకర్‌నాయక్, సురేశ్, శ్రీను, లందం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు బాధాకరం

ఇబ్రహీంపట్నం: ముందస్తు అరెస్టులు బాధాకరమని బీఆర్ఎస్ యువజన నేతలు పేర్కొన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం లష్కర్‌గూడలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం పర్యటించిన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు పోలీసులు బీఆర్ఎస్ యువజన నేతలను ముందస్తు అరెస్టులు చేశారు. రాష్ట్రంలో డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని బీఆర్‌ఎస్‌తోపాటు వివిధ సంఘాలు, నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనే సభకు ఎలాంటి అంతరాయం కలుగకుండా ఉండేందుకు అరెస్టులు చేసినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టయిన వారిలో నిట్టుజగదీశ్వర్, జెర్కొని రాజుతోపాటు మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సీఎం సభ పూర్తయిన అనంతరం వారిని విడిచిపెట్టినట్లు అధికారులు తెలిపారు.

ఇబ్రహీంపట్నం రూరల్: అబ్దుల్లాపూర్‌మెట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ముందస్తు అరెస్టు చేశారు.



పోలీస్ వాహనంలో ఎక్కుతున్న బీఆర్ఎస్ యువజన నాయకుడు నిట్టు జగదీశ్వర్

ఆదిబట్ల మున్సిపాలిటీ బొంగ్లూర్‌కు చెందిన ప్రసాద్‌గౌడ్‌ను ఆదిబట్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సొంత పూచితో విడుదల చేశారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణంలోని జాతీయ రహదారిపై కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మండ్లి రాములు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య, శ్రీను, రచ్చ శ్రీరాములు, కుమార్‌గౌడ్, విజయ్‌రాథోడ్, బాబా, శ్రీనునాయక్, మల్లేశ్, వెంకటేశ్, లక్ష్మణ్, శ్రీధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, ఖలీల్, కృష్ణ నాయక్, తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని ఎంపీ నివాసంలో కాంగ్రెస్ నాయకులు గుర్రం కేశవులు, వస్పుల జంగయ్య, కాసోజు రాము తదితరులు ఘనంగా సత్కరించారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి: మొక్కల పెంపకంతో పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తమ నాయకుడు పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటామన్నారు. ప్రతిఒక్కరూ తమతమ శుభ కార్యాలు చేసుకునేటప్పుడ వాటి గుర్తుగా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భగ్‌వాన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్‌యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, అజీం, మాజీ ఎంపీటీసీ రాములు పాల్గొన్నారు.


ఆమనగల్లులో కేక్ కట్‌చేస్తున్న మండ్లి రాములు

కడ్తాల్‌లో..

కడ్తాల్: జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలసి బీక్యానాయక్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, భాస్కర్‌రెడ్డి, జహంగీర్‌బాబా, లక్ష్మయ్య, జహంగీర్ అలీ, యాదగిరిరెడ్డి, రామకృష్ణ, హీరాసింగ్, అశోక్, శంకర్, యాదయ్య, రాజేందర్, రాజేశ్, షాబుద్దీన్, రాములునాయక్, తదితరులు పాల్గొన్నారు.


కడ్తాల్: కేక్ కట్ చేస్తున్న జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్